

ఉష్ణోగ్రత: గరిష్ఠం 36.6 కనిష్ఠం 11.3



రంజాన్ వేళలు
ఇఫ్తార్-శనివారం
సాయంత్రం - 6.30
సహర్-ఆదివారం
ఉదయం - 5.07

మహిళా వందనం

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

'ఆమె' అన్న రెండు అక్షరాలు సృష్టికి స్థితిలయలయ్యాయి.. అవకాశాలు రావాలేకానీ భూమ్మీదే కాదు.. ఆకాశం, సముద్రంలో కూడా సత్తా చాటేందుకు, దేశ రక్షణలో పాలుపంచుకునేందుకు సిద్ధమంటున్నారు. నింగి, నేల అనే తేడా లేకుండా జగమంతా తాము సాధించలేనిది ఏమీ లేదంటూ మహిళ తన శక్తిని సగర్వంగా నిరూపించుకుంటుంది. దేశం సాధించిన విజయాల్లో మహిళల పాత్ర గణనీయంగా ఉందని చెప్పొచ్చు. అంతటి అసాధారణ విజయాలు సొంతం చేసుకున్న మహిళలు.. సమాజంలో పొందాల్సినంత స్థాయిలో గౌరవం దక్కుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. నేడు మహిళా దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాలు..

'ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో శరవేగంగా దూసుకెళ్తున్న మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు'



సృష్టికి ప్రతిసృష్టినిచ్చి..
సమాజానికి మార్గనిర్దేశనం చేసే
ఓ మహిళా నీకు వందనం..
సంసార సాగరంలో నీకు నీవే సాటిగా
ఓర్పు, నేర్పు, ఓదార్పునకు
అమ్మగా.. ఆలిగా.. అక్కగా.. చెల్లిగా
ఆత్మీయతతో అనురాగాన్ని పంచే
అమృతమూర్తీ నీకు వందనం..
మారుతున్న మర మనుషుల కాలంలో
మానవత్వం మంటగలుస్తున్న రోజుల్లో
దినదిన గండాల దాష్టీకాల నడుమ..
మారాలి నీ నడక.. ఎప్పుడూ తడబడక..
కావాలి నీవు మరో రుద్రమదేవి..
అసురుల పాలిట.. అపర కాళికవి..

వారిది కడు పేద కుటుంబం.. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. నిత్యం పని చేస్తేగానీ.. పూట గడువని దుస్థితి. ఆస్తిపాస్తులు లేవు. అప్పు చేసి కొనుక్కున్న 'ఆటో'యే జీవనాధారం. ఆటో నడిపించడం ద్వారా వచ్చే డబ్బుతోనే భార్య, నలుగురి ఆడపిల్లలను పోషిస్తూ వచ్చాడు. విధి వక్రీకరించింది. క్యాన్సర్ మహమ్మారి కుటుంబ పెద్దను మింగేసింది. పెద్ద దిక్కు లేకపోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. తండ్రి లేని లోటును తీర్చేందుకు ఆయన చిన్న కూతురు తన తండ్రి నడిపిన అదే ఆటోను ఉపాధిగా ఎంచుకుంది. పట్టుదల.. ఆత్మవిశ్వాసం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని నిరూపిస్తోంది ఆ యువతి. యువ మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న 'శ్వేత'పై ప్రత్యేక కథనం.

శభాష్.. శ్వేత!

ఆటో నడుపుతూ ఆదర్శం

- చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు
- క్యాన్సర్ మహమ్మారితో తండ్రి మృతి
- తండ్రి ఆటోనే ఉపాధిగా ఎంపిక
- యువతకు స్ఫూర్తిగా నిలుస్తోన్న శ్వేత



"నేను ఆటో నడిపిస్తుంటే మొదట్లో చూసినవారంతా రకరకాలుగా అనుకునేవారు. ఎవరు ఏమనుకున్నా నాకేందుకు. నా కుటుంబమే నాకు ముఖ్యమని భావించా. మా నాన్న నడిపిన ఆటోనే జీవనాధారంగా మార్చుకున్న."

పరిగి, మార్చి7(ఆంధ్రజ్యోతి): పరిగి మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులోని సుల్తాన్‌నగర్‌కు చెందిన ఉడిత్యాల చంద్రయ్య, వెంకటమ్మలది నిరుపేద కుటుంబం. ఈ దంపతులకు నలుగురు ఆడ సంతానం. వారు సంధ్య, స్వప్న, సంగీత, శ్వేత. చంద్రయ్య అప్పు చేసి కొనుక్కున్న ఆటో నడపగా వచ్చే ఆదాయంతోనే భార్య, నలుగురు పిల్లలను పోషించేవాడు. రెండేళ్ల క్రితం చంద్రయ్య క్యాన్సర్ బారిన పడి చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో మృతి చెందాడు. ఆయన మృతితో రోడ్డున పడిన కుటుంబాన్ని చిన్న కూతురు 18ఏళ్ల శ్వేత కుటుంబ నిర్వహణ బాధ్యతలను భుజాన వేసుకుంది. చిన్న కూతురు కావడంతో తండ్రి చంద్రయ్య తనతో పాటు ఆటోలో తిప్పడం పరిపాటిగా ఉండేది. ఆయా సందర్భంలో తన తండ్రి ఆటో నడుపుతున్న తీరును

మిగతా 5వ పేజీలో...

మరిన్ని కథనాలు 5లో..

హక్కులపై అవగాహన తప్పనిసరి

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి.. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల

వికారాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మహిళలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో టీజీవో జిల్లా కమిటీ, మహిళా, శిశు, దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సమాజంతో పాటు తమ హక్కులపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యను అభ్యసించడంతో పాటు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలన్నారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జీవితంలో మొదటి గురువు తన తల్లి అన్నారు. సమాజంలో అసమానతలకు గురికాకుండా, మహిళలను సమాన దృష్టితో చూడాలని తెలిపారు. మహిళా ఉద్యోగులు తమకు అప్పజెప్పిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారి విధి పట్ల ఉన్న అంకిత భావానికి గర్విస్తున్నానని తెలిపారు.



బహుమతులు అందజేస్తున్న గుత్తా జ్వాల

ఆకట్టుకున్న బంజారా నృత్యం

జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ సాయి చౌదరి, వైస్ ఛైర్మన్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన చేసిన వారిలో కలెక్టర్ సీసీ నరేందర్ డీపీఆర్‌వో సిబ్బంది సతీశ్‌కుమార్‌లతో పాటు వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు. బొంరాస్‌పేట్ ఆశ్రమ పాఠశాల మహిళల ఉపాధ్యాయులు చేసిన బంజార నృత్యం, భరతనాట్యం ఆకట్టుకుంది. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. రంగోలి, మ్యూజికల్ ఛైర్, చెస్ పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు, రక్తదానం చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, సీడబ్ల్యూసీ ఛైర్మన్ వెంకటేశ్, డీపీవో జయసుధ, డీవివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్ని శాఖలకు ఆమే బాస్

- కీలక శాఖల్లో రాణిస్తున్న మహిళా అధికారులు
- మేడ్చల్ జిల్లాలో కీలక శాఖలన్నీ వారి ఆధీనంలోనే

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో మహిళా అధికారులదే హవా. కలెక్టర్ మినహా మిగతా అన్ని కీలక శాఖలకు మహిళా అధికారులే బాస్‌లు. వారంతా విజయవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదనపు కలెక్టర్‌గా రాధికా గుప్తా, జిల్లా వైద్యాధికారిగా ఉమాగౌరి, జిల్లా విద్యాధికారిగా విజయకుమారి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిగా సుగుణాబాయి, జిల్లా రెవెన్యూ అధికారిగా హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్‌గా చంద్రవతి, జిల్లా వ్యవసాయాధికారిగా చంద్రకళ, జిల్లా ఉపాధి కల్పనాధికారిగా ఇందిర, జిల్లా బీసీ సంక్షేమాధికారిగా ఝాన్సీ విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాను విజయవంతంగా ముందుకు నడిపించడంలో ఈ మహిళా అధికారులు తమపాత్రను విజయవంతంగా పోషిస్తున్నారు.



రాధికా గుప్తా, అదనపు కలెక్టర్
ఉమాగౌరి, జిల్లా వైద్యాధికారి
విజయకుమారి, జిల్లా విద్యాధికారి



డీఆర్‌వో హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి
చంద్రకళ, డీఏవో
సుగుణాభాయి, పౌరసరఫరాల శాఖ అధికారి

ఆ జిల్లాలోనే తొలి ఐఏఎస్ అధికారిగా..

అదనపు కలెక్టర్ రాధికా గుప్తా స్వస్థలమైన మధ్యప్రదేశ్ రాష్ట్రం అలీరాజ్‌పూర్ జిల్లాలో ఆమె తొలి ఐఏఎస్ అధికారి కావడం గమనార్హం. ఆమె 2021 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. తన స్వగ్రామంలోనే పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఇండోర్‌లోని సీఎస్ఐటీఎస్ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ పూర్తి చేశారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత యూపీఎస్సీ సివిల్స్ తొలి ప్రయత్నంలోనే ఇండియన్ రైల్వే పర్సనల్ సర్వీసెస్ (ఐఆర్‌పీఎస్) క్యాడర్‌కు ఎంపికయ్యారు. రెండోసారి ఆల్ ఇండియాలో 18వ ర్యాంక్ సాధించారు.



చిగురిస్తున్న ఆశలు!

స్వయం ఉపాధికి సాయం.. ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు రుణం

త్వరలో నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు

వికారాబాద్, మార్చి7(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిరుద్యోగ యువతకు చేయూతనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుతోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకం కింద రుణాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని నిర్ణయించింది. గతంలో నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాల ద్వారా వారు ఎదగడానికి వీలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందించేవారు. వారు ఎంచుకున్న యూనిట్లకు అనుగుణంగా కార్పొరేషన్ల అధికారులు రుణాలు మంజూరు చేసి బ్యాంకులకు సిఫారసు చేసేవారు. తమకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా యూనిట్లు మంజూరు చేసి గ్రౌండింగ్ అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టేవారు. కాగా, ఎనిమిదేళ్లుగా కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సబ్సిడీ రుణాలు నిలిచిపోయాయి. గత ప్రభుత్వం దళితబంధు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడంతో చిన్నతరహా ఉపాధి యూనిట్ల గురించి ఎవరూ పట్టించుకోలేదు. గత ప్రభుత్వంలో కొన్ని వర్గాలకు ఉపాధి అవకాశాలు మెరుగవగా, కొన్ని వర్గాలు ఉపాధికి నోచుకోలేవు. బీసీబంధు కింద తొలి విడతలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ రూ.లక్ష మంజూరు చేసిన విషయం తెలిసిందే.

రూ.50 వేల నుంచి..

స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సబ్సిడీ రుణాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో నిరుద్యోగుల్లో

మిగతా 6వ పేజీలో...

పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్/కొడంగల్, మార్చి7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేసిన నష్ట పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో దుద్యాల్ మండలం హకీంపేటకు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహసీల్దార్ కిషన్‌లతో కలిసి నష్ట పరిహారం చెక్కులను కలెక్టర్‌అందజేశారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించచి కలెక్టర్ మాట్లాడుతూ. పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే దఫాలో నష్ట పరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్ట పరిహారం తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252లో 24 మంది రైతులు 32 ఎకరాల భూమిని బహుళార్థసాధక పారిశ్రామిక పార్క్‌కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలిపారు. పారిశ్రామిక పార్కుకు భూములను కేటాయించిన రైతులకు నష్ట పరిహారం కింద రూ. 6.44 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు.



చెక్కును అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

నేడు మహిళా సభలు

తాండూరు, మార్చి7(ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్థాయిలో మహిళా సభలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గ్రామ సమైఖ్యల ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీలు మహిళా సభలను నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, రుణాలు, వారికి కల్పిస్తున్న ప్రాధాన్యతను ఈ సభల ద్వారా వివరించాల్సి ఉంటుంది. శనివారం గ్రామ, మండల స్థాయిలో సభలను నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ అదనపు సెక్రటరీ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీ చేసింది. సామాజిక, ఆర్థిక సంస్కృతిక, రాజకీయ అంశాలపై ఈ సభల ద్వారా అవగాహన కల్పిస్తారు. ప్రస్తుతం ఉచిత బస్ ప్రయాణం, మహిళ శక్తి క్యాంటిన్లు, పావల వడ్డీ రుణాలు, వంటివాటిని అందజేస్తున్నారు.

ఉగాది నుంచి గ్రామ ప్రజాపాలన అధికారులు

- పకడ్బందీగా రెవెన్యూ పాలన

తాండూరు, మార్చి7(ఆంధ్రజ్యోతి): గ్రామాలకు త్వరలో గ్రామ పాలనకు అధికారులు(జీపీవోఎస్) రానున్నారు. ఉగాది నుంచి గ్రామస్థాయిలో కొత్త పాలనకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామానికి ఓ ప్రత్యేక అధికారిని నియమించనున్నారు. దీంతో రెవెన్యూ వ్యవస్థ మళ్లీ గ్రామాల్లో ఆవిష్కృతం కానుంది. భూ భారతి చట్టంలో భాగంగా వీరిని నియమించనున్నారు. గతంలో వీఆర్ఏ, వీఆర్వోలుగా కొనసాగిన వారిని రెవెన్యూ వ్యవస్థ రద్దుతో బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ శాఖలకు బదీలి చేసిన విషయం విదితమే. బదిలీపై వెళ్లిన వారికి మాతృశాఖ రెవెన్యూలోకి తిరిగి తీసుకునేందుకు ఆప్షన్ ఇచ్చారు. ఇంకా వీరి విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. తాండూరు డివిజన్‌లో తాండూరు పట్టణంలోని సాయిపూర్, మల్‌రెడ్డిపల్లి, పాత తాండూరు, పెద్దేముల్, యలాల, బషీరాబాద్, తాండూరు, కోట్‌పల్లి మండలాలున్నాయి. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు మండలలతో పాటు తాండూరు పట్టణంలో తిరిగి రెవెన్యూ పాలన ఉగాది నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు గాను దాదాపు 140 మంది గ్రామపాలన అధికారులను నియమించనున్నారు.



నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

తాండూరు, మార్చి7(ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తాండూరు అంబేడ్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నాలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర విధానాల వల్ల ప్రస్తుతం ఉన్న వ్యవసాయ మార్కెట్‌లు అన్ని రద్దువుతాయన్నారు. కార్పొరేట్ కంపెనీల ఏజెంట్‌లు రైతుల వద్ద అతి తక్కువ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఈ విధానం తీసుకు వచ్చారని మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా రైతాంగం రెండో దశ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని ఆమె చెప్పారు. మోడీ విధానాల వల్ల రానున్న రోజుల్లో కంది మార్కెట్ తాండూరులో ఉండదని ఆమె వివరించారు. 13న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు విజయలక్ష్మి పండిత్, జిల్లా కార్యదర్శి సురేశ్, నాయకులు బుగ్గప్ప , విమలమ్మ, మంగమ్మ, వెంకటయ్య, మహిబ్, లాలయ్య, లక్ష్మయ్య, గంటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణ రెడ్డి

ఆమనగల్లు, మార్చి7(ఆంధ్రజ్యోతి): గ్రామాల సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని చప్టా తండాలో రూ.5లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీ సింగ్, మాజీ ఎంపీపీ అనితవిజయ్, మాజీవైస్ ఎంపీపీ అనంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లీ రాములుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మేడిగడ్డ-శంకర్ కొండ రోడ్డులో కత్వ వాగుపై ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రూ.3.10 కోట్లతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేసి వర్షాకాలం నాటికి వినియోగంలోకి తేవాలని అధికారులకు ఆదేశించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, పట్టణాధ్యక్షుడు మానయ్య నాయకులు విజయ్‌రాథోడ్, రాంజా, బాబా, భాస్కర్, మల్లేశ్, శంకర్, హరిలాల్, కిషన్, రాజ్ కుమార్, నరేశ్, ఫరీద్, మహేశ్ పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

కడ్తాల్, మార్చి7(ఆంధ్రజ్యోతి): వేసవి నేపథ్యంలో విద్యుత్, లో-వోల్టేజి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు అవసరమైన చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కడ్తాల మండల కేంద్రంలోని బీసీ కాలనీలో శుక్రవారం శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. కాలనీలో లో-వోల్టేజీ, విద్యుత్ సమస్యల పరిష్కారానికి చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. బీసీ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. మండల కేంద్రంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు పిప్పళ్ల యాదయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్, మండల అధ్యక్షుడు బోసు రవి, టౌన్ అధ్యక్షుడు బానుకిరణ్, నాయకులు శ్రీకాంత్,మహేశ్, తిరుమలేశ్, లక్ష్మణాచారి, బుద్దురామ్, కృష్ణ,యాదగిరి, రఘు, వెంకటేశ్, మల్లేశ్, నర్సింహ్మ, జంగయ్య, సత్తయ్య, విద్యుత్ అధికారులు కృష్ణ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

చలో దుబాయ్

- క్రికెట్ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు తరలివెళ్తున్న అభిమానులు
- వీకెండ్ కావడంతో ముందే అమ్ముడైన విమాన టిక్కెట్లు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): దుబాయిలో జరగనున్న క్రికెట్ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా తిలకించేందుకు క్రికెట్ అభిమానులు హైదరాబాద్ నగరం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్నారు. ఆదివారం దుబాయిలో క్రికెట్ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్ జట్టుతో భారత్ తలపడుతున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు పలువురు సినీ, వ్యాపార ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో దుబాయి వెళ్తున్నారు. వీకెండ్ కావడంతో ఎక్కువ మంది శుక్రవారమే టిక్కెట్లు బుక్ చేసుకున్నారు. దీంతో దుబాయి, షార్జా, అబుదాబీకి వెళ్లే అన్ని విమానసర్వీసుల టిక్కెట్లు ముందుగానే అమ్ముడయ్యాయి. దుబాయి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు దుబాయి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు 38 కిలో మీటర్ల దూరం, అలాగే షార్జా ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు 50 కిలో మీటర్ల దూరం, అబుదాబీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు 100కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీంతో దుబాయి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు సమీపంలో ఉండే ఈ మూడు ఎయిర్‌పోర్టులకు శుక్రవారం నేరుగా వెళ్లే సర్వీసుల టిక్కెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. అలాగే మ్యాచ్ జరిగే రోజైన ఆదివారం కూడా ఆ టిక్కెట్లు ముందుగానే అమ్ముడయ్యాయి. శనివారం కొన్ని డైరెక్ట్ సర్వీసు టిక్కెట్లు అందుబాటులో ఉన్నా బుకింగ్ సమయంలో రేట్లు భారీగా హెచ్చుతగ్గులు చూపుతున్నాయి. గంట గంటకూ ధరలు పెరుగుతున్నాయి. శనివారం రాత్రి 7:40కి హైదరాబాద్ నుంచి వెళ్లే ఎయిర్ ఇండియా విమానం టిక్కెట్ ధర అత్యధికంగా రూ. 54వేలుగా ఉంది.

గంప ప్రవీణ్ హత్య కిరాతక చర్య : వీర్లపల్లి



రాఘవులును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకర్

కేశంపేట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన తెలంగాణ విద్యార్థి గంప ప్రవీణ్ హత్య అత్యంత కిరాతకమైన చర్య అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రవీణ్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మృతుడి తండ్రి రాఘవులుతో మాట్లాడారు. ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ప్రవీణ్ జీవితం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడం బాధాకరమని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలలో ఇలాంటి కిరాతకాలు జరుగడం దారుణమన్నారు. సంఘటనపై న్యాయ విచారణ జరిపి ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం తరఫున ప్రవీణ్ కుటుంబానికి అండగా ఉంటామని, మృతదేహాన్ని భారత్‌కు రప్పించేందు కు ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. పార్టీ మండలాధ్యక్షుడు వీరేశ్, మాజీ జడ్పీటీ సీ విశాలశ్రవణ్‌రెడ్డి, జగదీశ్వర్, పల్లె ఆనంద్ కుమార్, శ్రీధర్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, నవీన్, రాములు, గంప శ్యామ్ తదితరులున్నారు.

బీజేపీలో చేరికలు



ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో చేరిన కొత్తపల్లి గ్రామస్తులు

శంకర్‌పల్లి, మార్చి7(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధిస్తున్నదని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం ఎంపీ నివాసంలో బీజేపీలో చేరారు. ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నాయకత్వంలో దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలిచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో రోజురోజుకూ బీజేపీకి ఆదరణ పెరుగుతున్నదని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, మాజీ ఎంపీపీ బీర్ల నర్సింహ. నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బయానంద్ తదితరులు ఉన్నారు.

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్

షాద్‌నగర్‌రూరల్, మార్చి7(ఆంధ్రజ్యోతి): రెక్కీలు నిర్వహించి తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రదీప్ సూర్యవంశీ(19), అమిత్ చౌహాన్(24)లు కూలి పనులు చేసుకుంటూ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్నారు. రాత్రి వేళల్లో కాలనీల్లో సంచరిస్తూ తాళం వేసిన ఇళ్లల్లో చొరబడి దోపిడీలకు పాల్పడుతున్నారు. ఈక్రమంలో పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లో నివాసముండే శానమోని నర్సింహులు ఈ నెల 20న ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కృష్ణా జిల్లా నందిగామ మండలంలోని అంతారంలో సోదరుడి ఇంట్లో జరిగే శుభకార్యానికి వెళ్లారు. 26న కాలనీలో నివాసముండే విష్ణుమూర్తి మెయిన్ డోర్ తెరిచి ఉండటంతో అనుమానం వచ్చి నర్సింహులుకు ఫోన్‌చేసి చెప్పాడు. ఆయన వచ్చి చూడగా మెయిన్ డోర్ తాళం విరగ్గొట్టడమే కాకుండా లోపల బీరువా తాళం కూడా పగలగొట్టి ఉంది. అందులో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడు, తులం బంగారు గొలుసు, తులం చేతి ఉంగరాలు, కొంత నగదు అపహరించుకుపోయినట్లు బాధితుడు గుర్తించాడు. ఈమేరకు 26న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు దర్యాప్తు ప్రారంభించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. సాంకేతికత ఆధారంగా ఈనెల 5న నిందితులను పట్టుకొని విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి ఒక గ్రాము నల్లపూసల దండ, ఒక గ్రాము బంగారు ఉంగరం, ఒక గ్రాము బంగారు గొలుసు, చిల్లర డబ్బులు, వెండి మూత స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సమావేశంలో ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో కేసును ఛేదించినట్లు తెలిపారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎస్సై శివారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి పనుల అవకతవకలపై నజర్

బషీరాబాద్‌లో రూ.2.55 లక్షల రికవరీకి ఆదేశాలు



బషీరాబాద్‌లో ప్రజావేదికలో మాట్లాడుతున్న అధికారులు

బషీరాబాద్, మార్చి7 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పనుల్లో జరిగిన అవకతవకలపై రూ.2.55లక్షల రికవరీకి ఆదేశాలు జారీ చేసినట్లు డీఆర్‌డీవో శ్రీనివాస్‌రావు అన్నారు. బషీరాబాద్‌లోని స్థానిక ఉపాధిహామీ కార్యాయలం ఆవరణలో శుక్రవారం 15విడత సామాజిక తనిఖీ తుది నివేదిక ప్రజావేదిక సభలో ఆయన మట్లాడారు. మండలంలో 2023- 2024 సంవత్సరానికి గాను రూ.4కోట్ల 68లక్షల 43వేల 903 మేర వ్యయంతో ఉపాధిహామీ పనులు నిర్వహించారు.ఈ పనులపై గ్రామాల వారీగా డీఆర్పీలు తనిఖీలు చేపట్టగా, ప్రజా వేదికలో చదివి వినిపించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనుల్లో మస్టర్లలో తప్పులు, ఆన్‌లైన్ మ్యాన్‌వల్‌లో హాజరులో తేడాలు, మెటీరియల్ కొలతలు, లెక్కల్లో వ్యత్యాసాలపై రూ.2.55 లక్షలు రికవరీకి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ప్రజావేదిక కార్యక్రమంలో ఏపీడీ సరళ, షోషల్ ఆడిట్ విజిలెన్స్ అఫీసర్ భార్గవి, అంబుడ్స్‌మెన్ రాములు, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏపీవో శారద, ఈసీ నర్సింహరెడ్డి, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి అర్బన్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. ఎల్ఆర్ఎస్ అమలుపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలనానరు. భగీరథ పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చూడాలన్నారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, పంచాయతీ అధికారి సురేష్ మోహన్, మిషన్ భగీరథ ఈఈ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ పరిశీలన..

రాజేందర్‌నగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ నారాయణరెడ్డి సందర్శించారు. ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరు, గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఆర్డీవో వెంకట్‌రెడ్డి, అధికారులు, నాయకులు ఉన్నారు.

శభాష్.. శ్వేత!

(3వ పేజీ తరువాయి)

గమనించేది. అప్పుడప్పుడు సరదాగా ఆటో నడుపుతూ ఉండేది. కాగా, ఆమెకు ఇప్పుడదే జీవనధారమైంది. శ్వేత నిత్యం పరిగిలోని బహార్‌పేట్ చౌరస్తా ఆటో అడ్డాలో కనిపిస్తుంది. బహార్‌పేట్ నుంచి నారాయణపూర్‌తోపాటు, పరిగి పరిసర గ్రామాలకు ఆటోను నడిస్తున్నది. ఇలా ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం ఆటోను నడిపిస్తూ సుమారు రూ.500ల వరకు సంపాదిస్తోంది. వచ్చే డబ్బులతో కుటుంబాన్ని పోషిస్తోంది.

ఎంపీహెచ్‌డబ్ల్యు ఫస్టియర్ పూర్తి..

పరిగి బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్న శ్వేత పారామెడికల్ కళాశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యు కోర్సులో అడ్మిషన్ తీసుకుంది. మొదటి సంవత్సరం పూర్తయిన సమయంలోనే తండ్రి మృతి చెందడంతో శ్వేత కుటుంబ పోషణకు తండ్రి వృత్తినే ఎంచుకుంది. ఆటోనే నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. శ్వేతకు ముగురూ అక్కలే. పెద్ద అక్క సంధ్య పెళ్లి కాగా, స్వప్న, సంగీత ఇంటి వద్దే ఉంటారు. పని దొరికితే ఏదైనా కూలీకి వెళ్తుంటారు.



మా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నాన్న క్యాన్సర్‌తో మృతి చెందడంతో మాకు పెద్దదిక్కు లేకుండా పోయింది. నాన్న తెచ్చిన ఆటోనే మాకు నాలుగు మెతుకులు పెడుతుంది. మాకు ఏ ఆస్తీ లేదు. ఆటో ద్వారా వచ్చిన కొద్దిపాటి డబ్బుతోనే మా నాన్న చిన్న ఇల్లు కట్టారు. నిత్యం ఆటో ద్వారా రూ.400 నుంచి రూ.500ల వరకు సంపాదిస్తున్నా. ఆ డబ్బుతోనే కుటుంబాన్ని పోషిస్తున్నా. అమ్మ కూడా దొరికినపుడు కూలీ పనికి వెళ్తది. మా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

-శ్వేత, ఆటో డ్రైవర్



సీఈవోగా రాణిస్తున్న తిరుపల్లి సంగీత



ఇబ్రహీంపట్నం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఈమె పేరు తిరుపల్లి సంగీత. ఇబ్రహీంపట్నం కేంద్రంగా నడుస్తున్న ఓం ప్రగతి మ్యాక్స్ ఫెడరేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)గా రాణిస్తున్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు 25 వేల మంది సభ్యులుగా ఉన్న ఫెడరేషన్‌ను 24 ఏళ్లుగా ముందుండి నడుపుతున్నారు. ఎనిమిది మండలాలు ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్, కందుకూరు, మహేశ్వరం, హయత్‌నగర్, బాలాపూర్ మండలాల్లో మ్యాక్స్ వస్తరించి ఉంది. మొత్తం 68 సంఘాలతో రూ.68 కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్న మ్యాక్స్ 2023లో సహకార భారతి నుంచి జాతీయ స్థాయిలో పురస్కారం అందుకుంది. ఈ సంఘాల్లోని సభ్యులు అనేక మంది వ్యాపారాలు, రాజకీయాలో రాణిస్తున్నారు. ఈ మ్యాక్స్ ద్వారా 20 మంది ఉపాధి పొందుతున్నారు.

అన్నీ తానై..



కోట్‌పల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల క్రితం గుండెపోటుతో భర్త మృతి చెందాడు. కుటుంబం బాధ్యతలు మొత్తం ఆమెపై పడ్డాయి. దుఃఖాన్ని దిగమింగుతూ ఇద్దరు పిల్లలను బాగా చదివిస్తూ మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తుంది. మండలంలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన సావిత్రి(బుజ్జి). తనకున్న ఆరెకరాల్లో వ్యవసాయం చేస్తూ పూలు, పత్తి, పసుపు, పంటలు పండిస్తోంది. దీనికితోడుగా పొలం వద్ద బర్ల షెడ్డు వేసి రోజుకు 100 లీటర్ల పాలు అమ్ముతూ ఇద్దరికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. బర్ల షెడ్డు ద్వారా రోజుకు రూ.6,000 వస్తున్నాయని, ఇద్దరికి నెలనెలా జీతం ఇస్తూ ఇద్దరి పిల్లల్లో మొదటి కుమారుడిని బీటెక్ చదివిస్తున్నది. రెండో కుమారుడు ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.

కుటుంబానికి 'వసంత'ం



దుద్యాల, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కుటుంబంలో ఐదుగురు సంతానమైనా తల్లిదండ్రులు కుంగిపోలేదు. ముగ్గురు అబ్బాయిలు కాగా ఇద్దరు అమ్మాయిలు. కూలి పనులు చేస్తూనే అందరినీ చదివించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించిన దుద్యాల మండలం గౌరారం గ్రామానికి చెందిన చెల్లె వసంత ఎస్సైగా ఉద్యోగం సాధించి కుటుంబానికి తోడుగా నిలుస్తుండగా అక్క స్కూల్ అసిస్టెంట్‌కు ఎంపికైంది. మహిళలమని కుంగిపోకుండా పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని అంటోంది ఈ వసంత..

కష్టాలను అధిగమించి..

» ఆదర్శంగా నిలుస్తున్న గజ్జె లక్ష్మమ్మ



ఆమనగల్లు, మార్చి7(ఆంధ్రజ్యోతి): హమాలి పనిచేసే భర్త అనారోగ్యంతో మృతి చెందగా ఆ మాతృమూర్తి మనోధైర్యంతో ముందుకు సాగింది. ముగ్గురు పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించి ప్రయోజకులను చేసి ఆదర్శంగా నిలుస్తుంది ఆమనగల్లు పట్టణానికి చెందిన గజ్జె లక్ష్మమ్మ. 30 ఏళ్ల క్రితం భర్త చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటికే ముగ్గురు పిల్లలు ప్రేమలత, చరమంద రాజు, శ్రీశైలం గౌడ్ ఉన్నారు. ఓ వైపు భర్త మరణం కుంగదీస్తున్నా కుల వృత్తి అయిన కల్లు అమ్మడమే కాక వ్యవసాయ కూలిగా మారింది. ముగ్గురు పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించింది. పీజీ పూర్తి చేసిన పెద్ద కుమారుడు గజ్జె చరమంద రాజు ప్రస్తుతం నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ సీఐగా, చిన్న కుమారుడు శ్రీశైలం గౌడ్ డిగ్రీ పూర్తి చేసి పోలీసుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. డిగ్రీ చేసిన కూతురు ప్రేమలత టైలర్‌గా పని చేస్తుంది. ఆస్తి పాస్తులు లేని ఆ తల్లి పిల్లలకు ఓ సొంత ఇంటిని సైతం నిర్మించింది.

అవకాశాలను అందిపుచ్చుకొని..

శంకర్‌పల్లి, మార్చి7(ఆంధ్రజ్యోతి): గిరిజన రైతు బిడ్డ కష్టపడి చదివి ఎస్సైగా ఎంపికైంది. ప్రస్తుతం ఆమె శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ప్రొబెషనరీ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తోంది. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం జీవన్గికి చెందిన సోని, లక్ష్మణ్‌కు ముగ్గురు కుమారులు విష్ణు, ఆనంద్, అర్జున్, కూతురు మంజుల ఉన్నారు. కూతురు మాధవి చిన్నప్పటి నుంచే చదువులో చురుకు. 2010-11లో మండల టాపర్‌గా నిలిచింది. ఇంటర్, డిగ్రీ తాండూరులో పూర్తి చేసింది. ఇబ్రహీంపట్నం సిద్ధార్థ కళాశాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా 2016లో కానిస్టేబుల్ నోటిఫికేషన్ వచ్చింది. కష్టపడి చదివి కానిస్టేబుల్‌గా ఎంపికైంది. శంషాబాదులో ఐదేళ్లు పని చేస్తూనే గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యింది. 2022లో ఎస్సై నోటిఫికేషన్ రావడంతో ఎస్సైగా ఎంపికైంది. ప్రస్తుతం శంకర్‌పల్లిలో ప్రొబెషనరీ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నది. తన తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనా ఆడపిల్లకు చదువెందుకనే ప్రస్తావనను ఇంట్లో ఎప్పుడూ రానీయలేదని మంజుల చెబుతుంది. ఆడపిల్ల ఆకాశమే హద్దుగా అవకాశాలను అందిపుచ్చుకొని ఎదగాలని సూచిస్తుంది.



ఎస్సై మంజుల

సమాజంలో మహిళల పాత్ర కీలకం

» మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి

ఇబ్రహీంపట్నం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మహిళల పాత్ర కీలకమని, పిల్లల ఆలనాపాలనా చూస్తూనే అన్ని రంగాల్లో రాణిస్తున్నారని రాచకొండ కమిషనరేట్ మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యా సంస్థలు, యూనివర్సిటీలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'మహిళా సాధికారత - సమాజంలో వారి పాత్ర' అనే అంశంపై డీసీపీ మాట్లాడారు. అపరిచితులతో వ్యక్తులతో ఛాటింగ్ చేయొద్దని, ఎంచుకున్న లక్ష్యం కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మూఢ విశ్వాసాలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, వారిలో చైతన్యం రావాలన్నారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గురునాక్ యూనివర్సిటీ ఎండీ డా.సైనీ, డా.నాగరాజకుమారి, డా.షీతల్ కుంద్రా, డా.గీతా త్రిపాఠి, డా.రేణుక, ప్రొఫెసర్ విజయలక్ష్మి, డా.శ్రీనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





చౌదరిగూడలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలి

» సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య

చౌదరిగూడ,మార్చి 7(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్ధుల జంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ, బీకేఎంయూ నాయకులతో కలిసి జిల్లేడ్ చౌదరిగూడ డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఏనేగుండు శివారులోని సర్వే నంబర్ 142/2లో 20 గుంటల భూమిని అప్పటి ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం లేఅవుట్ చేసి పట్టాలు తయారు చేసి పంపిణీ చేయలేక పోయిందన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో చాలా మందికి ఇళ్లు లేక, జాగలు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కేటాయించిన ప్లాట్లలో అర్హులైన పేదలకు పట్టాలు అందజేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్, కృష్ణ, చిన్నయ్య, షబ్బీర్, లక్ష్మమ్మ లింగం పాల్గొన్నారు.



శంకర్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్

కాంగ్రెస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ చైర్మన్‌గా శంకర్

కడ్తాల్, మార్చి7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎస్సీ సెల్ కల్వకుర్తి నియోజకవర్గ చైర్మన్‌గా కడ్తాల మండలం అన్మాస్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పోతుగంటి శంకర్ నియమితులయ్యారు. శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగరిగారి ప్రీతమ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెంటయ్య, శంకర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్‌కు అందించిన సేవలకు గుర్తింపుగా శంకర్‌కు నియోజకవర్గ స్థాయిలో పదవి లభించింది. తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శంకర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, జగన్, నర్సింహ, శ్రీను, సురేశ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ ఎస్సీ సెల్ కడ్తాల మండల అధ్యక్షుడిగా పోతుగంటి అశోక్ రెండోసారి నియమితులయ్యారు. ప్రీతమ్, కసిరెడ్డి, పెంటయ్య ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు.

హెచ్‌ఐవీ అంటువ్యాధి కాదు

చేవెళ్ల, మార్చి 7(ఆంధ్రజ్యోతి): హెచ్‌ఐవీ, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని టీజీ ఎస్ఎసీఎస్ సీపీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, వైఆర్‌జీ కేఆర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ స్కీమ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యవతీయువకులు పెళ్లికి ముందు ఎవరితోనూ వివాహేతర సంబంధాలు పెట్టుకోవద్దని సూచించారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అవగాహనతో తెలుసుకోవాలని సూచించారు. అక్రమ సంబంధాలతో సుఖ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. ప్రజలకు గ్రామాల్లో సైతం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వివరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రామిరెడ్డి, అధికారులు ప్రతాప్‌రెడ్డి, లింగస్వామి, రాములు, అనిత, కళాబృందం సభ్యులు ఉన్నారు.

పద్మశాలి మహాసభలను జయప్రదం చేయాలి

వికారాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలు మార్చి 9వ తేదీ ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉట్ల నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు వికారాబాద్ జిల్లాలోని ప్రతి మండలం, గ్రామం, పట్టణం నుంచి పద్మశాలి సమాజం పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ముందు 'లక్ష్మీదేవునిపల్లి'ని నిర్మించండి

» బీఆర్ఎస్‌పై అభాండాలు సరికాదు
» మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్ అర్బన్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణంపై కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌పై చేస్తున్న అభాండాలు మానుకుని ముందు లక్ష్మీదేవునిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హితవు పలికారు. షాద్‌నగర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను తీర్చాలన్న ఉద్దేశంతోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిజైన్‌ను మార్చినట్లు తెలిపారు. చౌదరిగూడ మండలం లక్ష్మీదేవిపల్లి వద్ద సాగునీటి రిజర్వాయర్ నిర్మించాలన్న ఆలోచన చేశారన్నారు. శ్రీశైలం జలాశయం నుంచి వరద నీటిని ఎత్తిపోసేలా రూపొందించిన పథకాల్లో ఐదు రిజర్వాయర్లను నిర్మించినట్లు పేర్కొన్నారు. ఆరో రిజర్వాయర్ అయిన లక్ష్మీదేవిపల్లి నిర్మాణం కోసం సర్వే చేయించి, రూ.5,646 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. నార్లపూర్, ఏదుల, వట్టెం, కరివేన, ఉదండాపూర్ రిజర్వయర్లు పూర్తి కాగానే లక్ష్మీదేవిపల్లి పనులు ప్రారంభించాలని నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని 80శాతం వ్యవసాయ భూములకు ఉద్దండాపూర్ రిజర్వాయర్ నుంచే సాగునీరు అందేలా కాల్వల డిజైన్‌ను రూపొందించామని, మిగిలిన ప్రాంతాలకు 2.8 టీఎంసీ సామర్థ్యంతో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించడానికి డిజైన్ రూపొందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే డిజైన్‌తోపాటు సర్వే పూర్తయిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్మీదేవునిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి, చూపాలే తప్ప బీఆర్ఎస్‌ను దూషిస్తూ, ఆరోపణలు చేయడం సరికాదన్నారు. షాద్‌నగర్‌కు తాను మంజూరు చేయించిన పాలిటెక్నిక్ కళాశాలను సైతం తామే తీసుకువచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ వేయించిన రోడ్లు, నిర్మించిన భవనాల్లో ఉంటూ బీఆర్ఎస్‌ను తిట్టడడమే పనిగా పెట్టుకుంటే ప్రజలు క్షమించన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నారాయణరెడ్డి, రాజావరప్రసాద్, ఈట గణేష్, కొందూటి నరేందర్, ఎంఎస్ నటరాజ్, అశోక్, మన్నే నారాయణ, ఎమ్మె సత్యనారాయణ, శ్రీధర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, విఠల్, లక్ష్మీనారాయణ, కానుగు అంతయ్య, బీష్వ రామకృష్ణ, లక్ష్మణ్‌నాయక్, జూపల్లి శంకర్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజారోహణం



ఆమనగల్లు, మార్చి7(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలోని వేంకటేశ్వర ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకుడు, నిర్వాహకుడు గూడ కృష్ణమాచార్య ఆధ్వర్యంలో నిత్యారాధన, మహాభిషేకం, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహనం, బలిహరణం, ఎదుర్కోళ్లు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమంలో భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు స్వామి వారి కల్యాణంలో నేపథ్యంలో ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాటు చేశారు.



ఆర్ కృష్ణయ్యతో బీసీ సంఘం ప్రతినిధులు రాజ్‌కుమార్, మధులత, అనిత

తాండూరు నుంచే బీసీ ఉద్యమం

» జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

తాండూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): యాభై ఏళ్ల క్రితం బీసీ ఉద్యమాన్ని తాండూరు నుంచే ప్రారంభించామని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్‌చారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు ఢిల్లీ స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలోట్ల తాండూరు నుంచి పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. బీసీ హక్కుల కోసం నిరంతరం పోరాడుతునే విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. తాండూరు ప్రాంతంలో బీసీ జనాభా ఎక్కువ ఉందని, రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా బీసీలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, తాండూరు డివిజన్ అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల, నర్సమ్మ, కార్యదర్శి జగదీశ్వరి, యాలాల మండల అధ్యక్షుడు లక్ష్మణ చారి, నాయకులు శ్రీనివాస్, అరుణ్, విజయ్, రాములు, ఫయాజ్ ఉన్నారు.



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

గడువులోపు బియ్యం అందించాలి

» అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

పరిగి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ బియ్యాన్ని త్వరితగతిన డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మిల్లర్లకు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం పరిగిలోని ఇండియా రైస్‌మిల్లు, శ్రీశివ కృష్ణ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2024-25కు సంబంధించి ఇప్పటివరకు డెలివరీలో జాప్యం చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల చివరినాటికి ఇచ్చిన లక్ష్యం మేరకు బియ్యం డెలివరీ చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సివిల్ సప్లయి డీఎం మోహన్‌బాబు, డీఎస్ఎమ్మెఎస్ వెంకటేశ్వర్లు, సంతోష్, విజయ్ ఉన్నారు.

సంతలో అల్పాహారం అందించడం సంతోషకరం

బంట్వారం మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మేకల సంతలో అల్పాహారం అందించడం సంతోషకరమని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న మేకల సంతలో ప్రతీవారం ఒకరు ముందుకు వచ్చి అల్పాహారం అందించడంతో రైతులకు, వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. బస్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గాడిల మోహన్‌రెడ్డి శుక్రవారం అల్పాహారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశ్, డైరెక్టర్లు యాదగిరి, నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గాడిల మోహన్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు.

15 నిమిషాల్లో వస్తున్నానని.. అనంతలోకాలకు

రోడ్డు ప్రమాదంలో మాజీ కార్పొరేటర్ కుమారుడు తీగల కనిష్కరెడ్డి మృతి



చాదర్‌ఘాట్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఫంక్షన్‌కు వెళ్లిన కుమారుడు మరో 15 నిమిషాల్లో నీ ముందు ఉంటానంటూ చెప్పిన కుమారుడు అనంతలోకానికి వెళ్లాడంటూ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి చేసిన రోదనలు కంట తడి పెట్టించాయి. రోడ్డు ప్రమాదంలో నగర మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి అన్న సుభాష్‌రెడ్డి మనువడు(ముసారాంబాగ్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి కుమారుడు) తీగల కనిష్కరెడ్డి తీవ్రంగా గాయపడి మలక్‌పేట యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. గురువారం రాత్రి జూబ్లీహిల్స్‌లో బంధువుల ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి తుక్కుగూడలోని నివాసానికి వెళ్తున్నాడు. నగర శివారులోని ఓఆర్ఆర్ గేట్ 14 వద్ద బెంజ్ కారు నడుపుతూ ముందున్న లారీని వెనుక వైపు నుంచి ఢీ కొట్టడంతో కనిష్కరెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి, అక్కడి నుంచి మలక్‌పేట యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనంతరం మృతదేహానికి ఉస్మానియా ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించిన పోలీసులు బంధువులకు అప్పగించారు. కనిష్కరెడ్డి పార్థీవ దేహాన్ని మలక్‌పేట సలీంనగర్ కాలనీలోని నివాసానికి తీసుకెళ్లారు. గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి, మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్‌రెడ్డి, సామ ప్రభాకర్ రెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి జిట్టా రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనిత దయాకర్‌రెడ్డి తోపాటు పలువురు నివాళ్లర్పించారు. మృతుడు కనిష్కరెడ్డి టెక్ మహేంద్రలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.

రోడ్డు స్థలాన్ని కబ్జాచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్ యాదగిరిరెడ్డికి ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : నక్షాలో ఉన్న పబ్లిక్ రోడ్డు స్థలాన్ని దర్జాగా కబ్జాచేసి రోడ్డును బంద్ చేసిన వారిపై కఠిన చర్యలను తీసుకోవాలని శుక్రవారం మాజీ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామ మాజీ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్ నాయకత్వంలో పలువురు నాయకులు, ప్రయాణికులతో కలిసి శుక్రవారం తహసీల్దార్ యాదగిరిరెడ్డికి ఫిర్యాదు చేశారు. అలియాబాద్ నుంచి మజీద్‌పూర్‌కు ఉన్న నక్ష రోడ్డు స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేసి రోడ్డును బంద్ చేశారని తెలిపారు. సర్వేనెంబర్లు 582 నుంచి 569 వరకు గత రోడ్డు స్థలాన్ని కొందరు దర్జా కబ్జా చేశారని, దాంతో ఆ ప్రాంతాలకు వెల్లే ప్రయాణికులకు సరైన రోడ్డు లేక నిత్యం అవస్థలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

మా కాలనీని పట్టించుకోరా?

- అభివృద్ధికి నోచని ఆర్టీసీ కాలనీ
- మౌలిక వసతులు లేక అవస్థలు
- డ్రైనేజీ సదుపాయం లేక ఇంకుడు గుంతల పద్ధతి కొనసాగింపు
- అండర్ డ్రైనేజీ, సీసీరోడ్లు నిర్మించాలని కాలనీవాసుల డిమాండ్



నాగారం మున్సిపాలిటీ రాంపల్లి ఆర్టీసీ కాలనీలోని వీధి

కీసర రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : నాగారం మున్సిపాలిటీ రాంపల్లి పరిధి ఆర్టీసీ కాలనీ (సిరిపురం కాలనీ) వాసులు మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నారు. ఇంటి నిర్మాణ అనుమతులు పొంది ప్రతీసంవత్సరం క్రమంగా పన్నులు చెల్లిస్తున్నా అక్కడ అభివృద్ధి పనులు చేపట్టకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లుగా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీరోడ్డు, మురుగునీటి పైప్‌లైన్ సదుపాయం, విద్యుత్‌లైన్ లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామంటున్నారు. నాగారం-రాంపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న కాలనీకే ఇలాంటి పరిస్థితి ఉంటే చిట్టచివరి కాలనీల సంగతి ఏంటోనని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. కాలనీలో దాదాపు అన్ని వీధుల్లో సీసీరోడ్డు తదితర సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ వీధి పట్ల ఎందుకు పక్షపాతం వహిస్తున్నారో అర్థం కావడంలేదని వాపోతున్నారు. స్వచ్ఛతలో మున్సిపాలిటీ దూసుకుపోతూ జాతీయస్థాయిలో అవార్డులు పొందుతున్నా డ్రైనేజీ లేకపోవటంతో ఇంకుడు గుంతల పద్ధతినే కొనసాగించాల్సిన దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో రోడ్డు పైనే రోడ్డు వేస్తున్నారని, నివాసాలు లేకున్నప్పటికీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మిస్తున్నారే కానీ ఈ కాలనీలో ఎందుకు అభివృద్ధి పనులు చేపట్టం లేదని ప్రశ్నిస్తున్నారు. స్థానిక సమస్యలపై అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా కాలనీ వాసులు కోరుతున్నారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం. మున్సిపాలిటీ పరిధి ఆర్టీసీ కాలనీ, సిరిపురం కాలనీల్లో సంబంధిత అధికారులతో పర్యటిస్తాం. రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తాం. నిధులు సమకూర్చుకుని పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

- భాస్కర్‌రెడ్డి, నాగారం మున్సిపాలిటీ కమిషనర్

క్రైం కార్నర్

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- ఫోన్ సిగ్నల్ ఆధారంగా కాపాడిన పోలీసులు

దోమ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో క్రిమి సంహారక మందు సేవించి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు వెంటనే స్పందించి అతన్ని కాపాడారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పాలెపల్లి గ్రామానికి చెందిన తుప్పలి రవి అనే వ్యక్తి గ్రామ సమీపంలోని ఓ గుట్టలోకి వెళ్లి క్రిమి సంహారక మందు సేవించి తాను చనిపోతున్నానని భార్యకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఆమె వెంటనే దోమ పోలీసులకు సమాచారం ఇచ్చింది. అప్రమత్తమైన పరిగి ఇన్‌చార్జి ఎస్‌ఐ సంతోష్‌కుమార్ ఫోన్ కాల్ సిగ్నల్ ఆధారంగా సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకొని ఆ వ్యక్తిని పరిగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వికారాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రవి ఆరోగ్యం నిలకడగానే ఉందని పోలీసులు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

కొడంగల్ రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న 10సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి రికవరీతో బాధితులకు శుక్రవారం అందజేశారు. కొడంగల్ పట్టణానికి చెందిన చంద్రశేఖర్, కస్తూరిపల్లికి చెందిన మొహమ్మద్ అఫ్జల్, చిట్లపల్లికి చెందిన బిచ్చప్ప, మైసమ్మతండాకు చెందిన శంకర్, కొడంగల్‌కు చెందిన రాజు, రేగడిమైలారంకు చెందిన చైతన్య, కొడంగల్‌కు చెందిన చెన్నకేశవులు, ఐనన్‌పల్లికి చెందిన నర్సింహులుతో పాటు మరో ఇద్దరు ఇటీవలే సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నట్లు కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు దర్యాప్తు చేపట్టి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందించినట్లు ఎస్‌ఐ జీవీ. సత్యనారాయణ తెలిపారు.

టీచర్ లేక మూతపడిన అంగన్‌వాడీ కేంద్రం



మూతపడిన అంగన్‌వాడీ కేంద్రం వద్ద మాట్లాడుతున్న నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

కీసర రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : టీచర్ లేకపోవటంతో అంగన్‌వాడీ కేంద్రం మూతపడటం పట్ల నాగారం మున్సిపల్ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగారం మున్సిపాలిటీలో మొత్తం ఐదు అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. అందులో ఒకటి వికాస్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేశారు. మున్సిపల్ నిధులతో పక్కా భవనం ఏర్పాటు చేయటంతో పాటు మౌలిక వసతులు కల్పించారు. దాదాపు 50మంది చిన్నారులు ఈ కేంద్రం వద్ద పౌష్టికాహారం తీసుకోవటంతో పాటు ప్రాథమిక విద్యను పొందేవారు. బాలింతలు, గర్భిణులు వచ్చి పక్కనే ఆరోగ్య కేంద్రంలో కావల్సిన మందులు పొంది అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం వారికి అందజేస్తున్న వస్తువులను తీసుకెళ్లే వారు. కాగా సంవత్సరం కింద ఈ కేంద్రంలో ఉండే ఆయా మృతిచెందారు. అప్పటి నుంచి ఆయాను నియమించలేదు. మూడు నెలలకిందట అంగన్‌వాడీ టీచర్ బదిలీపై వెళ్లారు. నాటి నుండి ఈ కేంద్రం మూతపడింది. ఈ కేంద్రాలను పర్యవేక్షిస్తున్న సూపర్‌వైజర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ఆ అంగన్ వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల తల్లితండ్రులు మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని పర్యటించి పరిశీలించారు. జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ అంగన్‌వాడీ కేంద్రంతో పాటు నాగారం మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న వాటిల్లో నెలకొన్న సిబ్బంది కొరతను తీర్చాలని, నిరుపేద చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు,

ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించండి



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

బషీరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలను ప్రారంభించుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సూచించారు. బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మట్లాడారు. మోడల్ పంచాయతీగా ఎంపికైన కాశీంపూర్ గ్రామానికి 132 ఇళ్లు మంజూరైనందున పనులు చేపట్టాలన్నారు. నియోజకవర్గానికి 3,500ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. మిగతా పంచాయతీలకు త్వరలో ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో పైరవీలకు తావులేదని, ఎక్కడైనా డబ్బులు అడిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంపీడీవో, ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్‌భగీరథ డీఈఈలు, గ్రామ కార్యదర్శులతో వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలపై గ్రామాల వారీగా ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. గ్రామాల్లో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధిహామీ కార్యాలయం వద్ద ఉపాధి పనులకు సంబంధించి ప్రజావేదికకు హాజరయ్యారు. అంతకు ముందు ఎమ్మెల్యే రైతు వేదిక భవనంలో 98 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.98లక్షల 11వేల, 368 విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై.వెంకటేష్, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ తేజబాబు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



బొంరాస్‌పేట్: విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్‌యాదవ్ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పైమద్, పార్వతి, స్వరూప, కవిత, యాదమ్మ, సన, నవనీత, అపర్ణ, శ్రీలత, సమ్రీన్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

చౌడాపూర్: మందిపాల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాంచందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: మేడిచెట్టు తండా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం వీణావాణి అభినందించారు.

రక్తదానంపై అపోహలు వద్దు



రక్తదానం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడంపై అపోహలు వద్దని అనురాగ్ యూనివర్సిటీ డీన్ విజయకుమార్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేయడం ప్రతీఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. రక్తదాన శిబిరంలో 247 యూనిట్ల బ్లడ్ డొనేట్ చేసినట్లు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, బాలకృష్ణ, కోటేశ్వర్‌రావు, నవీన్ పాల్గొన్నారు.

వలసల నివారణకే 'ఉపాధి హామీ'

కొడంగల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వలసల నివారణకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తోందని ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధిహామీ పథకం పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రతీ సంవత్సరం సామాజిక తనిఖీ నిర్వహించి ప్రజావేదికలో సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీవో జైపాల్‌రెడ్డి, ఏపీవో రాములు, జీవన్ పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

ఘట్‌కేసర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను వారు ఎంచుకున్న రంగాల్లో ప్రోత్సహించాలని హోలీ ఫెయిత్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ దర్గా జితేందర్‌రెడ్డి అన్నారు.ఘట్‌కేసర్‌లోని హోలీఫెయిత్ గ్రామర్ హైస్కూల్‌లో సైన్స్‌ఎక్స్‌పోను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు అనేక ప్రాజెక్టుల నమునాలను ప్రదర్శించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సునీతారెడ్డి, పర్జానా, దుర్జానా, సుదర్శనం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాధవరెడ్డి సేవలు మరువలేనివి

ఘట్‌కేసర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషి మారువలేనిదని మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి అన్నారు. మాధవరెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఘట్‌కేసర్‌లోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద గల ఆయన స్మారకస్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సతీమణి ఉమా మాధవరెడ్డి అభిమానులు తరలివచ్చి నివాళులర్పించారు.

లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఉత్సవాలను విజయవంతం చేయాలి

పరిగి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఉత్సవాలు ఈనెల 9, 10, 11 తేదీల్లో జరుగుతాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సతీమణి టి.ఉమారెడ్డి తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి శుక్రవారం పరిగిలో ఆలయం ఆవరణలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు గోపాల్, సురేఖ, నాయకులు ఎస్‌పీ బాబయ్య, చిన్ననర్సింహులు, కె.వెంకటేశ్, బాలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మర్పల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తహసీల్దార్ మునిరోద్దీన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మల్లేశ్, వివిధ పార్టీల నాయకులు రవీందర్, సలీం, మల్లేశ్, రవి, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మోమిన్‌పేట్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిస్తేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలను గౌరవించాలి



ఘట్‌కేసర్ రూరల్: మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న హైకోర్టు న్యాయవాది కీర్తి అనంత



ధారూరు: ధారూరులో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించి వారిని గౌరవించాలని హైకోర్టు న్యాయవాది కీర్తి అనంత తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఘనాపూర్‌లోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇంజనీరింగు కళాశాలలో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీఐయం సంస్థ హెడ్ సుజితా రావూరి, వెరిటాస్ ప్రైమ్ ల్యాబ్ హెచ్‌ఆర్ మేనేజర్ రిధిమా, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కళాశాల స్ట్రాటజీ డైరెక్టర్ కొమ్మూరి దివ్యారెడ్డి, డైరెక్టర్ సుధీర్ ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్స్ రవీంద్ర ఏక్లార్కర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్: కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఫారెస్టు రేంజ్ అధికారిణి సవిత సంజీవ్ హజరై మాట్లాడారు. వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళలను ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ సాధికారతను సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ ప్రశాంతి, వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానమ్, హరిప్రియ, రాంబాబు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ప్రోత్సాహించాలని అన్నారు. అనంతరం గతంలో ఇక్కడ ఇన్‌చార్జి మండల విద్యాధికారిగా పని చేసిన బాబుసింగ్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింహులు, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిగి: పరిగి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీతపద్మావతి, అధాపకులు విజయలక్ష్మి, అంజమ్మలను తోటి అధాపకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విల్సన్, గంగాధర్, నర్సింహారెడ్డి, సంతప, జనార్దన్, ఆంజనేయులు, మహేశ్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు అందించాలి



నవాబుపేట: నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్, తదితరులు

నవాబుపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట శుక్రవారం కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు మానెయ్య, అంజయ్య, రత్నం, యశోద, రాములు పాల్గొన్నారు.

యాలాల: పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేల వేతనం అందించాలని సీఐటీయూ జిల్లా నాయకులు యు.బుగ్గప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో యాలాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు హరీఫ్, మొగులయ్య, అక్బర్, గోవింద్, రాములు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: పంచాయతీల్లో బకాయిపడిన వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర పిలుపు మేరకు శుక్రవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మండల నాయకులు నర్సింహులు, భీమయ్య, వెంకట్, రాములు, రవి పాల్గొన్నారు.

చిగురిస్తున్న ఆశలు!

(3వ పేజీ తరువాయి)

ఆశలు చిగురిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరై రుణాలు విడుదల కాని యూనిట్లను పునరుద్ధరించే అంశాన్నీ ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇదివరకే మంజూరై రుణాలు విడుదల కాని యూనిట్లు, లబ్ధిదారుల సమాచారం సంబంధిత అధికారులు ప్రభుత్వానికి పంపించారు. స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసేందుకు రూ.50 వేలు, రూ. లక్ష, రూ. 2 లక్షల చొప్పున రుణాలు మంజూరు చేయనున్నారు. మంజూరు చేసే రుణంలో 35 నుంచి 50 శాతం వరకు సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. యూనిట్లు ప్రారంభించేందుకు అయ్యే వ్యయంతో ప్రభుత్వం సబ్సిడీ భరించనుండగా, లబ్ధిదారుల వాటా కింద చెల్లించాల్సిన మార్జిన్ మనీని లబ్ధిదారులు భరించాలా ? లేక ప్రభుత్వమే భరిస్తుందా? అనేది ఇంకా స్పష్టత రాలేదు.

అర్హులను గుర్తించనున్న కమిటీలు

స్వయం ఉపాధి పథకం కింద వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సమాచారం. ఇదివరకే వివిధ వ్యాపారాల్లో కొనసాగుతున్న వారు తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి పరుచుకునేందుకు కూడా సాయం అందించనున్నారు. స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. నిరుద్యోగుల నుంచి స్వయం ఉపాధి పథకాల కోసం కార్పొరేషన్ల అధికారులు దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారిని ఎంపిక చేస్తారు. అభ్యర్థులు తాము ఎంపిక చేసుకున్న యూనిట్లకు సంబంధించిన డీపీఆర్‌లు అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. కార్పొరేషన్ల అధికారులు, బ్యాంకర్లు, జిల్లా అధికారులతో ఏర్పాటయ్యే కమిటీ అర్హులను ఎంపిక చేసి రుణాలు మంజూరు చేయాలంటూ బ్యాంకులకు సిఫారసు చేయనుంది. ఇదిలా ఉంటే, తొలి విడతలో ఒక్కో కార్పొరేషన్ ద్వారా జిల్లాకు ఎన్ని యూనిట్లు మంజూరు చేయనున్నారనేది స్పష్టత రాలేదు. కాగా, స్వయం ఉపాధి పథకాలతో జీవనం కొనసాగించాలనుకున్న నిరుద్యోగ యువతకు కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూపులు తప్పడం లేదు. బీసీ బంధు కింద ఒక్కో లబ్ధిదారుకు రూ. లక్ష వంతున ఆర్థిక సాయం మంజూరు చేసినా.. దాంట్లో కూడా రాజకీయ జోక్యం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారికే రూ.లక్ష ఆర్థిక సాయం మంజూరు చేసిన విషయం విదితమే.

ఆపదలో ఆర్థిక సాయం

తాండూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న యాలాల మండలం సంగెం గ్రామానికి చెందిన మాస్టర్ వశిష్ఠ చికిత్స నిమిత్తం ఆర్బీవీఎల్ అధినేతలు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డిలు ఆర్థిక సాయం చేశారు. కొడంగల్ రోడ్డులోని వారి నివాసంలో కుటుంబసభ్యులకు శుక్రవారం రూ.50వేలు అందజేశారు. యాలాల మండలం సంగెం గ్రామానికి చెందిన భానుప్రియ, శివకుమార్‌ల బాబు మాస్టర్ వశిష్ఠ అరుదైన కాలేయ వ్యాధితో చికిత్సచేసేందుకు రూ.22లక్షలుఖర్చు అవుతుందని డాక్టర్ చెప్పారు.

దివ్యాంగుడికి అండగా..

వికారాబాద్: పీలారం గ్రామానికి చెందిన తలారి భీమయ్య 11ఏళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయాడు. కృత్రిమ కాలు అమర్చుకోవడానికి ఆర్థిక సాయం కోసం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను హైదరాబాద్‌లో కలిశాడు. ఈ మేరకు స్పీకర్ గడ్డం ఎల్లమ్మ ఎల్లయ్య అనసూయ కృష్ణ(జీవైఏకే) మెమోరియల్ చారిటేబుల్ ద్వారా రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

చౌడాపూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మక్త వెంకటాపూర్‌లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకకు పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి హాజరయ్యారు. ఉమ్మడి కులకచర్ల మండల మాజీ జడ్పీటీసీ రాందాస్‌నాయక్ సోదరుడి వివాహానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా రేణుకా ఎల్లమ్మ జాతర

దోమ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శివారెడ్డిపల్లిలో శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతరను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సతీమణి ఉమారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పురోహితులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య పాల్గొన్నారు.

ఎల్లమ్మ తోటలో ప్రత్యేక పూజలు

వికారాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎల్లమ్మతోటలో నిర్వహిస్తున్న ఎల్లమ్మతల్లి సహిత పరశురామ నాగప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మొదటి రోజు ఉదయం గోపూజ, ధ్వజారోహణంతో ప్రారంభమైన వేడుకలు మంటప ప్రవేశం, అఖండ దీపారాధన, పుణ్యాహవచనం, గౌరీపూజ, నాంధిశ్రాద్ధం, భూశుద్ధి, రుత్విక్ వర్ణం, ప్రతిష్ఠ విగ్రహాధాన్యాది వాసం, బ్రహ్మాది మండల ఆవాహనం యోగిని దేవతా ఆవాహనం కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసం, నైవేద్యం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, రాత్రికి 8గంటలకు గీతా వాహిని బృందంతో గీతాపారాయణం నిర్వహించారు. ఈ వేడుకలు రత్నారెడ్డి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఆశావర్కర్‌పై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి

యాలాల, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): దళిత ఆశావర్కర్‌పై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతనెల 27వ తేదీన జగిత్యాల జిల్లా రాయికల్ పరిధిలో ఆశావర్కర్ విధులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా లైంగికదాడి చేయడం బాధాకరమన్నారు. ఈ ఘటన జరిగి 9 నెలలు గడిచినా పోలీసులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే నిందితున్ని అరెస్టు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.